# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025


# ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం

## పాల్గొన్న మంత్రి పొన్నం



భీమదేవరపల్లి సెప్టెంబర్ 25 (నినాదం): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రం లో మార్పటి సుధ అశోక్ రెడ్డి,మార్పటి జలంధర్ రెడ్డి ల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భీమదేవరపల్లి మండలానికి సంబంధించిన కళ్యాణి లక్ష్మీ ,షాది ముబారక్ లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో జాతీయ రహదారి పై సెంట్రల్ లైటింగ్ ప్రార్థించారు.. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఇతర అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ భీమదేవరపల్లి మండలంకి సంబంధించిన 69 కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఇవ్వడం జరిగింది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు అప్లై చేసుకున్న 24 గంటల్లో ప్రతిపాదనలు పంపి శాంక్షన్ చేస్తున్నాం అన్నారు గత ప్రభుత్వ పథకమైన ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఈ పథకాన్ని నిరటకంగా కొనసాగిస్తుంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాము ఇళ్ల నిర్మాణాలు వేగంగా పనులు జరుగుతున్నాయి మిగిలినవారికి ఫేజ్ 2 కింద 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం అర్హత ఉన్న వారందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్నాం అన్నారు.





## ఆలయంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్ అనే నినాదంతో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాదీ జమ్మికుంట ఆలయంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి ఆధ్వర్యంలో క్లీన్ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ ఆలయం ముందు భాగంలో పేరుకుపోయిన మొక్కలను, ఆలయ ప్రాంగణంలో చెట్లను పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింద న్నారు. ప్రజలు, యువత పురాతన ఇనోవేటివ్ దేవాలయాలను, స్థలాలను క్లీన్ చేయాలని, చూట్టు పరిసరాలను వర్ష కాలం దృష్ట చెత్త లేకుండా చూసుకోవాలని, ప్రతి నిత్యం వార్డులలో వచ్చే సూపర్ క్యారీ వ్యాన్లకు, ట్రాక్టర్లకు ,చెత్తను మున్సిపల్ వాహనానికి



అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈఈ శ్రీకాంత్, పారిశుద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ప్రణవ్ కృషితోనే 30 కోట్ల నిధుల కేటాయింపు

### కౌశిక్ రెడ్డి రీల్ స్టార్ ప్రణవ్ రియల్ స్టార్...

### అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### మాజీ ఎంపీటీసీ సభ్యులు వాసాల రామస్వామి



జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం) హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు కృషితోనే జమ్మికుంట హుజరాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధి కొరకు 30 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించిందని జమ్మికుంట మండలం తనుగుల మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసాల రామస్వామి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ప్రణవ్ ప్రత్యేక నిధుల కోసం కృషి చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. గత ప్రభుత్వ ఆయాములో అధికారంలో టిఆర్ఎస్ పార్టీ ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎన్ని కోట్ల రూపాయల తెచ్చాడో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని రామస్వామి డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు నిధులు తేలేని రిల్ స్టార్ ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వంలో కోట్ల రూపాయల నిధులు తెచ్చారని చెప్పుకోవడం సిగ్గుచేటు అని ఆయన పేర్కొన్నారు. నిధుల కేటాయింపులో వాడితల ప్రణవ్ బాబు కష్టమే ఉందని ఆయన పట్టుదల లేకపోతే నిధులు వచ్చేవి కాదని తెలిపారు. నేడు 30 కోట్ల రూపాయల వర్షం కురిపించింది" అని రామస్వామి స్పష్టం చేశారు.అయితే.. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మాత్రం ప్రజల్లో పెద్ద నవ్వుల వర్షం కురిపిస్తున్నాయి అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాటలను నమ్మే పరిస్థితిలో నియోజకవర్గ ప్రజలు లేరని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని తెలిపారు. ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి తాను చేయని పనులను నేనే చేశాను అని చెప్పుకోవడం మానుకోవాలని సూచించారు.



## డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలకు రిజర్వేషన్లు

### జిల్లాలో మొత్తం 48 దుకాణాలు

### గౌడ్స్‌కి 9, ఎస్సీలకు 5 కేటాయింపు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వేములవాడ, సెప్టెంబర్ 25 (నినాదం): రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రకారం రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్ శాఖ, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో నూతన మద్యం దుకాణాల కోసం రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు డ్రా ను గురువారం చేపట్టారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ కులస్తులకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని కలెక్టర్ వెల్లడించారు. రౌండ్ల వారీగా డ్రా తీసినట్లు తెలిపారు. ఇందులో ఎస్సీలకు 14, 28, 34, 40, 43 దుకాణాల నంబర్లు, గౌడ కులస్తులకు 02,15,17,18, 33,36,38,46,48 దుకాణాల నంబర్లు వచ్చినట్లు పేర్కొన్నారు. శుక్రవారం నుండి దుకాణాల టెండర్లకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 18 లోపు దరఖాస్తులు సమర్పించాలని, అక్టోబర్ 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారు. డిసెంబర్ 1 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి అని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మసంబరాలలో పాల్గొన్న కార్పొరేటర్లు

ఆల్వాల్, సెప్టెంబర్ 25 (నినాదం): తెలంగాణ సంస్కృతిక సాంప్రదాయ లకు అద్దం పట్టే బతుకమ్మ పండుగలను అల్వాల్ జిహెచ్ఎంసి కార్యాలయం ముందర ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి, సబిత అనిల్ కిషోర్ లు పాల్గొని మహిళ మణులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడతూ ఉత్సవాన్ని నింపారు. కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, మాట్లాడుతూ బతుకమ్మ పండుగ యొక్క చరిత్రక. సంస్కృతిక కార్పొరేటర్ వివరించారు. అమ్మవారికి ఆరాధించే ఈ పండుగ ద్వారా మన సంప్రదాయాలను సంస్కృతిక విలువలు విద్యార్థిని లో నాటుకోవడం ప్రధాన లక్ష్యంగా ఈ వేడుకల ఉద్దేశమని వారన్నారు. మున్సిపల్ ప్రాంగణం మొత్తం పూల వానల మారింది. మహిళల ఉత్సాహం. సాంప్రదాయ సోయగం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, డిసి శ్రీనివాస్ రెడ్డి మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి హేమలత, ఏం హెచ్ వో రజిని, మున్సిపల్ అధికారులు డిసి శ్రీనివాస్ రెడ్డి, పిఓ మదన్మోహన్ ,సిబ్బంది పాల్గొన్నారు



## గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు

### మాలగూడూరులో సమావేశం

మహేశ్వరం సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్): మహేశ్వరం నియోజక వర్గంకందుకూరు మండలంలోని మాలగూడూరు గ్రామంలో భద్రతా చర్యల బలోపేతం కోసం గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీఐ సీతారాం అధ్యక్షత వహించారు.గ్రామంలో పెరుగుతున్న చోరీలు, అవాంఛనీయ సంఘటనలను నివారించేందుకు సీసీ కెమెరాలు కీలకమని ఆయన తెలిపారు. ప్రథమ దశలో గ్రామంలో 10 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భవనాల అంచనాలు, బందీ సిస్టమ్, భద్రతా చర్యల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు అంగీకారం తెలుపుతూ, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్రైమ్‌పై పర్యవేక్షణ, గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తాయని సమావేశంలో స్పష్టం చేశారు. సమావేశంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్

వికారాబాద్, సెప్టెంబర్ 25(నినాదం): కొడంగల్ లో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా స్థానికంగా జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న స్థావరాలు, కొంతమంది ఇళ్లను ప్రభుత్వ అధికారులు కూల్చివేయడం పై బిఆర్ ఎస్ శ్రేణులు గురువారం నిరసకు పిలుపు నిచ్చారు. ఈనేపథ్యం పోలీసులు ముందస్తు అరెస్ట్ లు చేయడానికి సిద్దమైయ్యారు. దీంతో ఎక్కడికక్కడ బిఆర్ ఎస్ శ్రేణులకు ముందస్తు అరెస్టులు చేశారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు కోసం నియోజకవర్గ పరిధిలోని పలు కూడలిలలో పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. ఈ తరుణంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని కోస్గి నుండి కొడంగల్ వస్తున్న క్రమంలో దుద్యాల గేటు దగ్గర పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అక్రమ అరెస్టు సరికాదని తన అనుచరులతో అక్కడే రోడ్డు పై నిరసనకు దిగారు. ఎట్టకేలకు పోలీసులు పట్నం నరేందర్ రెడ్డి ని అరెస్ట్ చేసి పరిగి నియోజకవర్గ పరిధిలోని దోమ పోలీసు స్టేషన్ కి తరలించారు. అరెస్ట్‌లో నరేందర్ రెడ్డితోపాటు కోట్ల మైపాల్, విష్ణువర్ధన్ రెడ్డి, భీములు, తదితరులు ఉన్నారు.




## అంతర్ ప్రాంగణ క్రీడా పోటీలలో సత్తా చాటిన గీతం

పటాన్ చెరు. సెప్టెంబర్. 25(నినాదం): గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి స్మారక అంతర్ ప్రాంగణ క్రీడా పోటీలు (ఇంటర్ క్యాంపస్ టోర్నమెంట్), ప్రతిభావంతుల ఎంపికలో గీతం హైదరాబాదు ప్రాంగణ విద్యార్థులు ప్రతిభను చాటిచెప్పారు. గీతం విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరు.. మూడు ప్రాంగణాల ప్రతిభావంతులైన విద్యార్థి అథ్లెట్లను ఈ పోటీలు ఒకచోటకు చేర్చాయి. గీతం హైదరాబాదు జట్లు అథ్లెటిక్స్, టీమ్ గేమ్ లతో పాటు రాకెట్ క్రీడలలో కూడా పతకాలు సాధించడం ద్వారా అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. అథ్లెటిక్స్ లో వంద, రెండు వందలు, 1500 మీటర్ల పరుగు పోటీలు, షాట్ పుట్, పురుషులు-మహిళల 4%ఇ%100 మీటర్ల రిలేలలో పతకాలు సాధించారు. జట్టుగా పోటీపడే క్రీడలలో, హైదరాబాదు పురుషుల జట్లు క్రికెట్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, మహిళల జట్టు వాలీబాల్ లో రజత పతకాలు సాధించాయి. కబడ్డీలో పురుషులు స్వర్ణం, మహిళలు రజతం సాధించారు. ఇక మహిళల పికిల్ బాల్, బ్యాడ్మింటన్ పోటీలలో స్వర్ణం గెలుచుకోగా, పురుషుల పికిల్ బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ లలో బలమైన పోడియం ఫినిషింగ్ లతో రజతం సాధించారు. అంతేగా, గీతం హైదరాబాదు ప్రాంగణం నుంచి 33 మంది విద్యార్థులు దక్షిణ భారత ప్రాంతీయ (సౌత్ జోన్) పోటీలలో గీతం వర్సిటీకి ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికయ్యారు.




## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ..

### కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ విశ్వనాథరెడ్డి..

జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం): జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించగా కళాశాల విద్యార్థినీలు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ వేడుక అని పూలను పూజించే సంప్రదాయం ఒక తెలంగాణలోనే ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీధర్ అధ్యాపకులు కళాశాల సిబ్బంది విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్

జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం): జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్. గురువారం జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందిన నిమ్మల సతీష్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన నియోజకవర్గం ఇన్చార్జి. అనంతరం సతీష్ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి ఆ భగవంతుడి ఆశీస్సులు మీ పై ఉంటాయని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురామారావు డైరెక్టర్ నాయినేని రాజేశ్వరరావు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు పాతకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.


## ఒకవైపు స్వచ్ఛభారత్ మరోవైపు పశువుల కళేబరాలు

### వెటర్నరీ డాక్టర్ అనుమతి లేని పశువుల మాంసం విక్రయం

### అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి: పట్టణ ప్రజల డిమాండ్



జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం) జమ్మికుంట పట్టణంలో పాత వ్యవసాయ మార్కెట్ వెనకాల కటికవాడ లో ప్రతినిత్యం గేదెలను పశువులను కోసి మటన్ విక్రయిస్తున్న క్రమంలో కొంతమంది మటన్ విక్రయదారులు మున్సిపల్ అధికారులను వెటర్నరీ డాక్టర్ను సంప్రదించి గేదలు పశువులు ఆరోగ్యంతో ఉన్నాయ అనారోగ్యంతో ఉన్నాయా అని వెటర్నరీ డాక్టరు ధ్రువీకరణ చేసి రిసిప్ట్ ఇస్తేనే గేదెలను కోసే అలవాటు ఉండేది. క్రమక్రమన ఇటు మునిసిపల్ అధికారులను అటు వెటర్నల్ డాక్టర్ ను సంప్రదించకుండానే అనారోగ్య బారిన బడిన ఆవులను గేదెలను చిన్నచిన్న దుడ్డలను లేగ దూడలను కోసి విక్రయించడం జరుగుతుంది. అదే క్రమంలో కొన్ని లేగ దూడలు అనారోగ్యంతో ఉండడంతో అట్టి లేక దూడలను మూడు ముక్కలు చేసి నాయిని చెరువు పక్కన ఉన్న పెద్ద మోరీల లో చెరువు కట్ట పైన చనిపోయిన మూగజీవాలను కట్టపైన పడేయడం తో వర్షాకాలం కావడంతో దుర్వాసన వెదజల్లి ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారు. ఎన్నో కోట్లు పెట్టి స్వచ్ఛ భారత్ లో భాగంగా నీటిని శుభ్రం చేస్తుంటే బీఫ్ మటన్ కొందరు షాపు యజమానులు అధికారులను చెప్పిన పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు మున్సిపల్ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025


# ఇందిరమ్మ నమూనా గృహమును ప్రారంభించిన ఎమ్మెల్యే





### ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణి

**గుండాల, సెప్టెంబర్ 25 (నినాదం):** గుండాల మండల పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా గుండాల మండల ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహమును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు అనంతరం ఇందిరమ్మ నమూనా గృహమును పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేసుకునే మంచి అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని దశల వారీగా పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే బాధ్యత నేను తీసు కుంటానని తెలియచేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును అందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇందిరమ్మ నమూనా గృహమును ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలియజేశారు. నియోజకవర్గానికి 3500 మంజూరు అవ్వగా పేదలకు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం కనుక మరొక 1000 ఇల్లు అదనంగా మంజూరు చేయాలని రెవిన్యూ మినిస్టర్, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని, ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని కోరగా మరో వేయిళ్లు మంజూరు చేశారు అని ఈ సందర్భంగా తెలియపరిచారు. ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన కొలతలు మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. పినపాక నియోజకవర్గంలోనీ అర్హులైనటువంటి ప్రతి పేదతెలిపిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లును దశలవారీగా అందరికీ మంజూరు చేస్తానని తెలిపిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కాశీం, ఎంపీడీఓ బాలరాజు, మిషన్ భగీరథ డిఈ, ఏఈ సతీష్, పి ఓ వీరన్న, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు ముత్యమాచారి, కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎస్ కె ఖదీర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధారా అశోక్, గుండాల మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ కిరణ్, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కనపడని డబ్బులు ఆందోళన చెందుతున్న రైతులు

**పాలేరు సెప్టెంబర్25 (నినాదం):** మరణించిన సీఈఓ అకౌంట్లోకి ఎలా చేరాయి.రైతుల డబ్బులు ఎవరు మింగారు రైతులకు అండగా ఉండాల్సిన సొసైటీ ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.ట్రాన్స్‌పోర్ట్ బస్తా టిక్కీల పేరుతో రైతుల నుంచి వసూలు చేసిన డబ్బులు ఎక్కడికో మాయం కావడం గ్రామ ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది.వివరాల్లో కి వెళ్తే నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామ సొసైటీలో వెలుగు చూసిన ఘటన రైతులు డైరెక్టర్లు మాట్లాడుతూ,గత నాలుగు సంవత్సరాలుగా ట్రాన్స్ పోర్ట్ బస్తా టిక్కీల డబ్బులు రైతులకు ఇవ్వట్లేదని సొసైటీ ఖాతాల్లోకి వెళ్లాల్సిన ₹2,70,000 (రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు) సొసైటీ చైర్మన్ నాకు తెలియదని సి ఓ ఎకౌంట్లో పడ్డాయని అంటున్నాడని రైతుల ఆవేదన చెందుతున్నారు.ఈ మొత్తం డబ్బులు ఎక్కడికి వెళ్లాయి,నిజంగా సొసైటీ అధికారుల ఖాతాల్లోకి చేరాయా,లేక ఎవరు మింగేశారా,అనే అనుమానాలు పెరుగుతున్నాయి. డైరెక్టర్లు రైతులు ఈ విషయంపై సొసైటీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించారు.అయినా సరైన



సమాధానం రాలేదని వారు చెబుతున్నారు. ఇప్పుడు డైరెక్టర్లు,రైతులు కలిసి ఉద్యమానికి సన్నద్ధమవుతున్నారు. గ్రామంలో అందరి నోట ఇదే చర్చ.కష్టపడి పండించిన పంటను అమ్మి రైతులు తెచ్చుకున్న డబ్బులు ఇలాగే పోతే ఎలా,అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సొసైటీలలో పారదర్శకత ఉండాలని,ప్రతి రూపాయి ఖాతా వివరాలు రైతులకు చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.రైతు చెమట చిందించాక వచ్చే డబ్బు ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకూడదు. ఆ డబ్బులు తిరిగి రైతులకే చేరేలా అధికారుల తక్షణ చర్యలు,అవసరం అని గ్రామస్థులు కోరుతున్నారు.



# సిరిసినగండ్లలో స్వామి దర్శనం

### మినీ గ్రంథాలయానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**మహేశ్వరం సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని సిరిసినగండ్ల గ్రామంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్మించబోతున్న మినీ గ్రంథాలయ భవనానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, డి సి సి బి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ ప్రజల విద్యా, జ్ఞానాభివృద్ధికి తోడ్పడే మినీ గ్రంథాలయం త్వరితగతిన నిర్మాణం పూర్తి అవుతుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. భవిష్యత్ తరాల కోసం ఈ గ్రంథాలయం ఒక జ్ఞానదీపంలా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, స్థానికులు మినీ గ్రంథాలయ నిర్మాణానికి భూమి పూజ జరగడంతో ఆనందం వ్యక్తం చేస్తూ, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు చాకలి ఐలమ్మ జయంతి

### జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జ్యోతి



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 25: (నినాదం):** నేడు (సెప్టెంబర్ 26 న) వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఉదయం 9.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# విద్యార్థుల డ్రాప్ అవుట్లపై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (నినాదం)** జిల్లాలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్లపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అపార్ ఐడి క్రియేషన్, విద్యార్థుల డ్రాప్ అవుట్లు సహా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్లపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల డ్రాప్ అవుట్ల కారణంగా ముఖ్యంగా అమ్మాయిల్లో బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉందని కాబట్టి దీనిపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల డ్రాప్ అవుట్లను తగ్గించడానికి ప్రతి పాఠశాల, కళాశాల స్థాయిలో క్రమం తప్పని పర్యవేక్షణ ఉండాలని, ఏ విద్యార్థి చదువు మానేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే విద్యార్థుల హాజరు, విద్యా నాణ్యత పెంపుదలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు.జిల్లాలో పాఠశాల, కళాశాలల వారీగా డ్రాప్ అవుట్ విద్యార్థుల వివరాలకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల్లో ఎవరెవరు ఎక్కడ చేరారు, ఇంకా ఎటు చేరకుండా ఉన్న విద్యార్థులెవరు అనే విషయంపై ఫోకస్ చేయాలన్నారు. తద్వారా అమ్మాయిల బాల్య వివాహాలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల డ్రాప్ అవుట్లను తగ్గించి, అడ్మిషన్లు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇక అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో అపార్ ఐడి జనరేషన్ వేగవంతం చేయాలన్నారు.అపార్ జనరేషన్ ప్రక్రియలో విద్యార్థుల ఆధార్ కార్డులో పదో తరగతి సర్టిఫికెట్లో వివరాల మిస్ మ్యాచ్ కారణంగా పూర్తి చేయలేకపోతున్నామని పలువురు కలెక్టర్ కు నివేదించగా, ఒకరోజు విద్యార్థుల కోసం ఆధార్ క్యాంపు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా యుడైస్ లోవిద్యార్థుల వివరాలను అప్డేట్ చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల అటెండెన్స్ శాతం మెరుగుపడాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య, ఎంఈఓ లు, ప్రిన్సిపల్స్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో గాయాలు

### బంగారం మాయం..

### పోలీసుల నిర్లక్ష్యంపై బాధితురాలి ఆవేదన

**ఖమ్మం,ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం):** వైరా బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై, బంగారు నగలు మాయం కావడంతో న్యాయం చేయాలని బాధితురాలు ఇంటూరి ధనలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ధనలక్ష్మి మాట్లాడుతూ 2022 అక్టోబర్ 14న టూ వీలర్‌పై తనతో పాటు బోడేపుడి నరేష్ వెళ్తుండగా కారు ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలయ్యానని, అంబులెన్స్ డ్రైవర్ ప్రభుత్వ ఆస్పత్రికి కాకుండా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించాడని, ఆ సమయంలో బ్యాగులో ఉన్న డబ్బులు, బంగారు వస్తువులు మాయం అయ్యాయని ఆమె విలేకరుల సమావేశంలో తెలిపారు అంబులెన్స్ డ్రైవర్, ప్రమాద కారులో ఉన్న ఓ మహిళపై అనుమానం వ్యక్తం చేస్తూ, సీసీ ఫుటేజ్ ఉన్నప్పటికీ వైరా పోలీసులు నిర్లక్ష్యం వహించి కేసును క్లోజ్ చేశారని ఆమె ఆరోపించారు. వైద్యం కోసం ఐదు లక్షల రూపాయలు ఖర్చయి, నగలు మాయమైనా ఇప్పటివరకు న్యాయం జరగలేదని వేదన వ్యక్తం చేశారు.కేసు పునర్విచారణ జరిపి న్యాయం చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఇంటూరి ధనలక్ష్మి డిమాండ్ చేశారు






# ముంపు ప్రాంతాల నివారణకు చర్యలు

### కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

**అల్వాల్, సెప్టెంబర్ 25 (నినాదం):** గౌతమ్ నగర్ డివిజన్లోనివర్షాకాలంలో ముంపు ప్రాంతాల నివారణకు చర్యలు తీసుకోవాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. గురువారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో ఇటీవల ముంపుకు గురైన ప్రాంతాలను ఆమె జిహెచ్ఎంసి మరియు హైడ్రా మరియు జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా భూగర్భ జలాలలో పేరుకుపోయిన షెల్ట్ ను తొలగించి వర్షపు నీటిని సజావుగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ దివ్య జ్యోతి నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, , సిద్ధిరాములు, కృష్ణ గౌడ్, మద్రి శీను, నరహరి,నందు,శెంకర్,శ్రీను,నర్సింగ్ రావు, హబీబ్,మధు,విజయ్,టీ పాయింట్ వెంకటేష్, భాను, లక్ష్మణ్ చారి,కటిక సాయి తదితరులు ఉన్నారు.

# మేడ్చల్ జిల్లాలో వైన్ షాపులకు కొత్త లైసెన్స్

### కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా డ్రా విదానం పూర్తి చేసిన జిల్లా ఎక్సైజ్ అధికారులు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్25,(నినాదం):** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ కొత్త వైన్ షాప్స్ టెండర్స్ 2025-27 కు సంబంధించి జిల్లాలో మేడ్చల్ ఎక్సైజ్ యూనిట్ కు సంబంధించిన 118 దుకాణాలకు గాను 101 దుకాణాలను ఓపెన్ కేటగిరీ కి, 11 గౌడ కులస్తులకు , 5 షెడ్యూల్డ్ కులాలకు, 1 షెడ్యూల్డ్ తెగలకు , అదేవిధంగా మల్కాజిగిరి యూనిట్ కు సంబంధించిన 88 దుకాణాలకు గాను 68 దుకాణాలను ఓపెన్ కేటగిరీ కు, 12 గౌడ కులస్తులుకు, 7 షెడ్యూల్ కులాలకు, 1 షెడ్యూల్ తెగలకు జిల్లా కలెక్టర్ సమక్షంలో తీసిన డ్రా ద్వారా కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ మేడ్చల్, మల్కాజిగిరి యూనిట్ ల జిల్లా ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.




# సిపిఐ జాతీయ మహాసభలు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కౌన్సిల్ సభ్యులు

**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబరు 25 (నినాదం):** ఈనెల 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు చండీగఢ్‌లో జరిగిన సీపీఐ (కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా) జాతీయ మహాసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నలుగురు ముఖ్య నేతలు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. నలుగురు కీలక నేతలు కలవేన శంకర్, ఈ.టి. నరసింహ, తక్కల్లపల్లి శ్రీనివాస్, బాల నరసింహ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల జిల్లా శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా, సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి ఈ నలుగురు నూతన జాతీయ కౌన్సిల్ సభ్యులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో ఈ నేతల సేవలు పార్టీకి, ప్రజలకు మరింత ఉపయోగపడతాయని ఆయన ఆకాంక్షించారు. ఈ ఎన్నిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు దక్కిన గౌరవంగా ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# స్నేహ సొసైటీ ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (నినాదం):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్నేహ ప్రాజెక్టు లో పనిచేస్తున్న ఆయా కార్యక్రమాల సిబ్బంది తో కలిసి బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేంద్ర గుప్తా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదని ఇది దైవ భక్తితో కూడుకున్నదే కాదని బతుకమ్మ ఆడటం మహిళలకు ఎంతో ఆరోగ్యకరమని కాబట్టి మన పూర్వీకులు బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేక తను ఇచ్చారని చెప్పారు. స్నేహ సొసైటీ తో నా అనుబంధం 30 ఏళ్ల నాటిదని ఆయన తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహ సొసైటీ కి వచ్చి స్నేహ సొసైటీ లోని దివ్యాంగ బాలలు, సిబ్బందితో కలవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. మహిళా మణులు ఎంతో సంతోషంగా సహజసిద్ధమైన రకరకాల రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పండుగ ను ఘనంగా జరుపుకు న్నారు.. బతుకమ్మ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ ఆటను ఆడారు.దీంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా స్నేహ సొసైటీ కార్యదర్శి సి ద్దయ్య




మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పూలను పూజించే పండుగ ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ లేదని అది తెలంగాణ ప్రత్యేక పండగానే తెలంగాణ సాంప్రదాయాలకు సాంస్కృతికి బతుకమ్మ ఒక ఉదాహరణ అన్నారు. జిల్లా పాలనయాత్రాంగానికి ప్రజలకు, మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు.. స్నేహ సొసైటీలో దివ్యాంగుల పాఠశాల సిబ్బంది, అందుల పాఠశాలలోని సిబ్బంది, టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న మహిళ సిబ్బంది బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ బతుకమ్మ ఉత్సవాల్లో స్నేహ సొసైటీ సభ్యులు టీ. వీరేశం, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు స్నేహ సొసైటీ వివిధ కార్యక్రమాల్లో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.

# మైసిగండి మైసమ్మ ఆలయ కమిటీ

### ఏర్పాటుపై వివాదం.. డిపార్ట్మెంట్ ఉత్తర్వులు అందినా ఈవో దాచిపెట్టడంపై భక్తుల్లో ఆగ్రహం

**మహేశ్వరం సెప్టెంబరు 25 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన శ్రీ మైసిగండి మైసమ్మ దేవాలయా నికి సంబంధించి ట్రస్ట్ బోర్డు (ఆలయ కమిటీ) ఏర్పాటు చేయాలని ఎండోవమెంట్స్ డిపార్ట్మెంట్ నుంచి ఇటీవల ఉత్తర్వులు జారీ అయినట్టు సమాచారం. అయితే ఆ ఉత్తర్వులు చేరినా,అట్టి



విషయాన్ని ఆలయ ఈవో (ఎగ్జిక్యూటి వ్ ఆఫీసర్) స్నేహాలత భక్తులకు,గ్రామ పెద్దలకు తెలియ జేయకుండా దాచిపెట్టడం స్థానికంగా తీవ్ర చర్చనీయాం శంగా మారింది. భక్తులు మాట్లాడుతూ... ప్రభుత్వం స్పష్టంగా కమిటీ వేయాలని ఆదేశాలు ఇచ్చినా ఈవో ఆ విషయాన్ని బయట పెట్టకపోవడం వెనుక స్వార్థ ప్రయోజ నాలు దాగి ఉన్నాయి. ఇక ఆలయ పరిసర గ్రామస్తులు కూడా ఈ అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఎండోవమెంట్స్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, ఆలయ కమిటీని స్పష్టమైన విధానంలో ఏర్పాటు చేయాలి అని విజ్ఞప్తి చేశారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా

# అమ్మవారికి ప్రత్యేక పూజలు

### నిర్వహించిన ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు దంపతులు

**పాలేరు సెప్టెంబర్ 25 (నినాదం):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో సందర్భంగా ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవదుర్గ యూత్ కమిటీ సభ్యులు విగ్రహం దాత ఎన్నబోయిన కృష్ణారావు కమిటీ సభ్యులు నంబూరి నరేష్ వడ్డెబోయిన నాగబాబు,ముద్ర బోయిన నాగబ్రహ్మం కాలింగ్ అశోక్ గోగుల వెంకటేష్ కోసూరి ఉపేందర్ లింగం మహేష్ బోయిన కిరణ్,బోయన నాగరాణి కోసూరు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# దొంగల కోటయ్య చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, సెప్టెంబర్ 25(నినాదం):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన సిపిఎం పార్టీ టేకులపల్లి నాయకులు దొంగల కోటయ్య ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధులు ఉన్నారు గురువారం దొంగలకోటయ్య కుటుంబ సభ్యులు భార్య విజయ కుమారుడు దొంగల తిరుపతిరావు ను పరామర్శించ్చారు వారి వెంట బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్, మాధవరావు, వాకదాని కొండలు, జ్యోతి, చిత్తారు ఇందు సిపిఎం నాయకులు గాలి వెంకటాద్రి, జట్ల ఆనందరావు, కత్తుల అమరావతి, గాలి అంజయ్య, ధనియాకుల నాగేశ్వరరావు,కోరిన్ని వెంకటేశ్వరరావు, తోట నాగరాజు, పందుల నాగమణి, తిప్పర్తి నరసింహారావు, నర్వనేని పురుషోత్తమరావు, పోతురాజు వెంకటి, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



## లక్ష్మణ్ చందా మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు



**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 ( నినాదం) :** లక్ష్మణచందా మండలం మాజీ ఎంపీపీ గణేష్ మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గురువారం రోజు గణేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన కోరుకున్నారు. శ్రీహరిరావు వెంట మండల పార్టీ అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కోండ్రు రాంరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు సిరాజ్, మాజీ సర్పంచ్ గంగాధర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్



**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) సెప్టెంబర్ 25 ( నినాదం):** భైంసా డివిషన్ లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, నదులు, వాగులపై ఉన్న లోతట్టు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలు ఉంటే అక్కడ రాకపోకలు నిషేధించాలని ముథోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పటేల్ సూచించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర పాలక, పురపాలక, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిల్వ నీటిని తొలగించడంతో పాటు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆసుపత్రుల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు.

## నేడు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం) :** నేడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బోర్డు కమిషనర్, డి ఐఈఓ స్పెషల్ ఆఫీసర్ భీమ్ సింగ్ ఆదేశాల మేరకు ఉదయం 10 గంటలకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పేరుమాల్ల యాదయ్య తెలిపారు. గురువారం కళాశాల అధ్యాపకులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన వసతులు సౌకర్యాలు విద్య కు సంబంధించిన విషయంలో ఏవైనా సందేహాలు సమస్యలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మీటింగ్ కు హాజరు కావాలని ప్రతిరోజు విద్యార్థులు కళాశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను

## ఆశీర్వదించిన వెన్ రెడ్డి రాజు



**మునుగోడు సెప్టెంబర్ 25 (నినాదం) :** హైదరాబాదులోని ఎస్ఎంఎస్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ మునుగోడు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు దంపతులు అనంతరం వారు నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో, వారితో పాటు 20,వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్ పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశం



**మునుగోడు సెప్టెంబర్ 25 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే నిర్వహించేందుకు సన్నాహాలు ఉపందుకున్న నేపథ్యంలో రిజర్వేషన్ల ఖరారు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రక్రియ పై మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో అందుబాటులో వున్న నాయకులతో సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజలకు చేరువైన సన్నబియ్యం పంపిణి, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లుల మంజూరు లాంటి పథకాల గురించి ప్రజల్లోకి పాజిటివ్ గా తీసుకెళ్లాలని సూచించారు... ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నప్పటికి కొన్ని పూర్తిగా నెరవేర్చకపోవడానికి ఉన్న ఇబ్బందులను ప్రజలకు అర్థమయ్యే విదంగా వివరించాలని అన్నారు.ఓ వైపు ఛిద్రం చేసిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూనే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని, మరో వైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి పనులు చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.గత పాలకులు చేసిన పాపాలకే ఇపుడు ఇబ్బంది పడుతున్నామని, ప్రాజెక్టుల పేరు మీద చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే వ్యవస్థను గాడిలో పెడుతున్న తీరును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లుల మంజూరు లో నెలకొన్న ఇబ్బందులు అధిగమించడానికి నిబంధనల సడలింపు పై ప్రభుత్వం తో మాట్లాడి నిజమైన నిరుపేద అర్హులకు నాయ్యం జరిగేలా ప్రయత్నం చేస్తానని అన్నారు.. గ్రామ స్థాయి లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి అనుసరించాల్సిన అంశాల పై కూలంకిషంగా చర్చించారు.ఈ సమావేశంలో వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెగిన చెరువులకు తాత్కాలిక మరమ్మతులు

### - జిల్లా నీటిపారుదల శాఖ ఈఈ మధుసూదన్ రావు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (నినాదం):** వనపర్తి జిల్లాలో ఇటీవలకురిసిన వర్షాలకు చెరువులు, ఫీడర్ ఛానల్, బ్రాంచ్ కెనాల్ లు తెగిపోయాయనిజిల్లా నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.మధుసూదన్ రావు తెలిపారు.వనపర్తి మండలంలోని చందాపూర్, పానగల్ మండలంలోని కొత్తపేట గ్రామాల్లోబ్రాంచ్ కెనాల్స్, వనపర్తి లోని నల్లచెరువు ఫీడర్ ఛానల్, అమ్మ చెరువుసర్ప్లస్ ట్యాంక్, చీమన గుంటపల్లి గుండ్ల చెరువు తెగిపోయాయని చెప్పారు.రేవల్లి మండలంలోని తలుపునూరు నల్లచెరువు, ఘణపురం మండలంలోని నాగసముద్రంఫీడర్ చానల్స్ రెండు చోట్ల, కమాలుద్దీన్ పూర్ బ్రాంచ్ కెనాల్, మామిడి మాడబ్రాంచ్ కెనాల్, బుద్ధారం బ్రాంచ్ కెనాల్స్ మూడుచోట్ల తెగిపోయాయనివివరించారు. పానగల్ లోని ఎంజె 4-డి8 కెనాల్ కిష్టాపూర్, బుసిరెడ్డిపల్లి,షాగాపూర్ లో తెగిపోయాని అన్నారు. గోపాల్ పేట్ మండలంలోని మున్ననూరు కొత్తకుంట తెగిపోయిందని చెప్పారు. జిల్లాలో మొత్తం17 చోట్ల చెరువులు, బ్రాంచ్కెనాల్, ఫీడర్ ఛానల్ లు తెగిపోయాయని, దాదాపు రూ.30 లక్షల వరకు నష్టంవాటిల్లిందని చెప్పారు. వర్షాలు కురుస్తున్న సందర్భంలోనే వెంటనేస్పందించి తాత్కాలికంగా మరమ్మతులు చేసి ఎక్కువ శాతం నష్టం జరగకుండాచేశామని చెప్పారు. తెగిపోయిన వాటికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసేందుకుప్రభుత్వం నుండి రూ.30 లక్షల నిధులు అవసరం అవుతాయని ఈఈ మధుసూదన్ రావు వివరించారు

# మోతే మండలాన్ని సస్యశ్యామలం చేస్తాం

**చివర భూములకు నీరు అందించేందుకే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్**

**భూములు కోల్పోతున్న రైతులకు న్యాయపరమైన నష్టపరిహారం**

**సెప్టెంబర్ 2026 వరకు ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి**

**భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



**కోదాడ, సెప్టెంబర్ 25 (నినాదం):** కరువు నేలను సస్య శ్యామలం చేస్తానని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మోతే మండలం, నామవరం క్రాస్ రోడ్ లో గల పి యస్ ఆర్ పంక్షన్ హాల్ లో మోతే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్టు చివరి ప్రాంతమైన మోతే మండలానికి సరైన నీటి సదుపాయం లేదని పాలేరుకు మున్నేరు, సీతారామ ప్రాజెక్టుల ద్వారా నీరు ఎత్తిపోసి పాలేరు నుండి మోతే లిఫ్ట్ ఇరిగేషన్ కు నీటిని ఎత్తిపోసి మోతె మండలానికి చెందిన 13 గ్రామాల్లో 32,417 ఎకరాలకు మునగాల మండలంలోని 5 గ్రామాలలో 9053 ఎకరాలు, నడిగూడెం మండలంలోని 3 గ్రామాల్లో 5242 ఎకరాలు మొత్తం 46712 ఎకరాలుకు 467 క్యూ సెక్ ల నీటిని 2 మోటార్ల ద్వారా 36 ఎల్, 22 ఎల్ కాల్వలో నీరు ఎత్తిపోసి సాగునీరు సరఫరా చేయటం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కావాల్సిన 109 ఎకరాల భూ సేకరణ వేగవంతం చేయాలని, భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలని,భూసేకరణ అవార్డ్స్ పాస్ అయిన మరుసటి రోజే రైతులకు చెక్కులు మంజూరు చేయాలని ఆర్డిఓ ను మంత్రి ఆదేశించారు.సెప్టెంబర్ 2026 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి 46,712 ఎకరాలకు సాగునీటి సదుపాయం కల్పించాలని కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు.

**పాదయాత్రను గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి..**

కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ 2014లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మోతే మండలానికి నీరు ఇవ్వాలని పాలేరు నుండి సూర్యాపేట కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేసినామని కానీ గత పాలకులు మోతెకు నీరు ఇవ్వడం అసాధ్యమని పదేళ్లు నిర్లక్ష్యం చేశారని అన్నారు.మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో మోతే మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నందుకు మా రైతుల తరపున ధన్యవాదములు తెలిపారు. తదుపరి మోతే మండల కేంద్రంలో 12 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని, విభలాపురం గ్రామంలో విభలపురం నుండి నాయకన్ గూడెం వరకు 3.5 కోట్ల రూపాయలతో నిర్మించే బీటీ రోడ్ నిర్మాణ పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సమావేశానికి ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఎస్ ఈ శివధర్మతేజ, ఆర్డిఓ వేణుమాధవ్,పంచాయతీ రాజ్ ఈ ఈ వెంకటయ్య,తహసీల్దార్ వెంకన్న, సిడిపిఓ శ్రీవాణి,సూపర్ వైజర్,, ఇరిగేషన్ అధికారులు సిబ్బంది తదితరులు హాజరైనారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న కేటీఆర్‌ను ఎర్రగడ్డకు పంపించాలి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (నినాదం) :** అధికారం కోల్పోయాక కేటీఆర్ కు మతిభ్రమించిందని అతనిని వెంటనే 9 నెంబర్ బస్సు ఎక్కించి ఎర్రగడ్డకు పంపించాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం మిర్యాలగూడ రాజీవ్ భవన్ లో వారు విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాదులో కూర్చొని వాస్తవాలను తెలుసుకోకుండా అవాస్తవాలను చెబుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఒక్క యూరియా బస్తా పక్కదారి పట్టకపోయిన యూరియా అమ్ముకున్నట్లు అసత్యపు ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేటీఆర్ అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని అవి వాస్తవాలు వెలుగు వస్తుంటే ప్రజలను దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులు, ఎమ్మెల్యేలపై దుష్ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. జగదీశ్వర్ రెడ్డి స్థాయికి మించి మంత్రులు వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలను విమర్శిస్తున్నారని చెప్పారు. పదేళు అధికారంలో ఉన్న గులాబీ పార్టీ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. గులాబీ పార్టీ చేయని సన్న బియ్యం, పంపిణీ రేషన్ కార్డ్ల పంపిణీ, మహిళకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ రైతుబంధు రైతు భరోసా లాంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలలో ఆదరణ తగ్గిపోయిందని, మనుగడ కోసమే ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. దామరచర్ల మండలంలో ఇద్దరు గిరిజన కుటుంబాల మధ్య జరిగిన పంచాయతీని రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. గుంట వేసవి భూమిలేని సాయి సిద్ధూ యూరియా కోసం ధర్నా చేయడం ఏమిటని, అది కూడా మిర్యాలగూడలో ధర్నాలో పాల్గొంటే దామరచర్ల లో జరిగినట్లు సృష్టించారని చెప్పారు. పోలీసులు శాంతి భద్రతలు కాపాడేలా చర్యలు తీసుకుంటే వారిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు చిరుమూరి కృష్ణయ్య, పగిడి రామలింగ యాదవ్, స్కైలాబ్ నాయక్నూ,కల వేణుగోపాల్ రెడ్డి,గాయం ఉపేందర్ రెడ్డి, తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, మాలి కాంత రెడ్డి, గుండు నరేందర్, బసవయ్య గౌడ్, షేక్ జిందా, బాలు నాయక్, సిద్దు నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు పర్యావరణంతో మమేకమయ్యే పండుగ బతుకమ్మ






**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (నినాదం)** ప్రజలు పర్యావరణంతో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గుర్తు చేశారు.గురువారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో రెండో రోజు బతుకమ్మ సంబరాలను జిల్లా విద్యాశాఖ, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నేటి బతుకమ్మ సంబరాలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొని బతుకమ్మకు పూజలు నిర్వహించారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల పాటలతో విద్యార్థులు అద్భుతమైన రీతిలో బతుకమ్మ ఆడారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య, ఇతర శాఖల జిల్లా అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్



**మల్హర్ సెప్టెంబర్ 25(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకోవడం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి.ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మల్హర్ మండలం మల్లారం గ్రామానికి చెందిన గౌరవెల్లి రాజు ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో గౌరవెల్లి రాజు మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలునిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. గురువారం రాజు పార్థివ దేహాన్ని కి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ముక్తిఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడదనే ఆలోచనతో ముక్తి ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారంచుట్టినట్లు ఆయన తెలిపారు.

## పలు వివాహ వేడుకల్లో మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (నినాదం) :** వనపర్తి మండలంశ్రీనివాసపూర్ బిజీనా గడ్డ తండాకు చెందిన అనిత, బాబు నాయక్ వివాహానికిగురువారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కడుకుంట్ల గ్రామానికి చెందిన గౌడుగు మహేష్, మానస లవివాహానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనవధూ వరులను అక్షింతలు వేసి ఆశీర్వదిం చారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, శ్రీనివాస్‌పూర్ నరసింహ, చిట్యాల రాము, బాలకృష్ణ, బాబు నాయక్, శ్రీను, మనీష్, చిన్నారెడ్డి, వెంకట్ సాగర్, మహేష్ గౌడ్, యుగేంధర్ సాగర్, సురేష్ సాగర్,యటగిరివెంకటేష్, రాఘవేందర్ గొడుగు రవి పాల్గొన్నారు.

## వీధివిక్రయదారులకు ఆహార శుభ్రతపై శిక్షణా శిబిరం



**మిర్యాలగూడ సెప్టెంబర్ 25ని(నాదం) :** మున్సిపల్ సమావేశ మందిరంలో పట్టణంలోని వీధివిక్రయదారులకు ఆహార శుభ్రతపై శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి జిల్లా మెప్మా కోఆర్డినేటర్ కె శివాజీ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మెప్మా జిల్లా కోఆర్డినేటర్ కే శివాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం %ూవీ% స్వా నీ ది ఇప్పుడు లోక కళ్యాణ మేళలో భాగంగా ఆహార ఉత్పత్తులు చేస్తున్న చిరు వ్యాపారాలకు ఆహార శుభ్రత మరియు ప్రమాణాల సంస్థ(%ఖీూూా×%) ద్వారా చిరు వ్యాపారులకు ఆహార శుభ్రతపై శిక్షణ ఇవ్వడం జరిగింది .ఈ శిక్షణ కార్యక్రమానికి మిర్యాల పట్టణంలోని వీధి వ్యాపారులు 156 మంది హాజరు కావటం జరిగింది ఈ కార్యక్రమంలో శిక్షణ కోఆర్డినేటర్ లచ్చిరాం మెప్మా టిఎంసి బక్కయ్య కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు పట్టణంలోని వీధి వ్యాపారులు పాల్గొనడం జరిగింది.

## కాత్యాయని అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెం బర్ 25 (నినాదం):** జిల్లా కేంద్రం లోని 22వ వార్డు అటుకుల బజార్లో కొలువై ఉన్న అమ్మ వారు గురువారం కాత్యాయని అలంకరణలో వార్డు ప్రజలకు దర్శనమిచ్చారు. కమిటీ సభ్యులు అమ్మవారికి ఎరుపు రంగు వస్త్రాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు మంగళ హారతులతో అమ్మవారికి హారతిని ఇచ్చారు. అనంతరం కదంబం, పొంగలి నైవేద్యం సమర్పించారు.

## ప్రథమ వర్ధంతి హాజరైన పిఎస్ఎస్ చైర్మన్



**మల్హర్ సెప్టెంబర్ 25 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం గాదం పల్లి వాస్తవ్యులు దాసరి రాములు తండ్రి ప్రథమ వర్ధంతి కి హాజరైన పి ఎస్ ఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మరియు ఎక్స్ సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ నాయకులు బండారి నర్సింగరావు,మరియు అడవుల మహేష్, ఆడవాళ్ళపల్లి గ్రామం మాజీ అధ్యక్షులు రాజు నాయక్,ఆకుల శ్రీనివాస్, అతని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఇందులో కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ ఏజ్ కిడ్స్ అందించిన సిఐ మన్మధకుమార్



**మునుగోడు సెప్టెంబర్ 25 (నినాదం) :** రాచకొండ కమీషనరేట్ మరియు అనుసంధాన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో, రాచకొండ సీపీ ఆదేశాల మేరకు.గోల్డెన్ కేర్ అనే కార్యక్రమం లో భాగంగా, కేర్ ఫర్ దోస్ ఊ కేర్డ్ అస్ అనే టాగ్ లైన్ తో మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మండల పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్న పేదవారైనా సీనియర్ సిటిజన్స కు జి. మన్మధ కుమార్, సిఐ చౌటుప్పల్ చేతుల మీదుగా,ఓల్డ్ ఏజ్ కిట్స్ అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో, ఎస్ ఐ లు కె. యాదగిరి, డి. నర్సిరెడ్డి, మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మహిళల భద్రతకు చర్యలు తీసుకోండి**
**నేరాల సంఖ్య తగ్గడం హర్షనీయం**
**పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు 30 లక్షలు కేటాయిస్తాం**
**: జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**







**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 25 (నినాదం) :** పోలీస్ సిబ్బంది సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నా రు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్సిడీ క్యాంటీన్ ,జిమ్ సెంటర్ కమాండ్ కంట్రోల్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా ఎస్పీ నరసింహా, తో కలిసి ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో 24 గంటలు పనిచేసే శాఖ పోలీసు శాఖ అని గతంలో తాను యూనిఫామ్ ధరించి పైలెట్ గా విధులు నిర్వహించానని పోలీస్ శాఖకు ఉండే గౌరవం తెలుసని అన్నారు. పోలీసు అంటేనే ఫిట్నెస్ అని నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్నెస్ సెంటర్ ను జిల్లా పోలీసు సిబ్బంది సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. సబ్సిడీ క్యాంటీన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని ప్రతి నెల కొనుగోలు చేయడంతో ఒక్కో సిబ్బంది కి నెలకు 5000 రూపాయల సబ్సిడీ మిగులుతుందని పేర్కొన్నారు. జిల్లా హెూంగార్డు దగ్గర నుండి మొదలు పెడితే ఎస్పి వరకు కొనుగోలు చేయవచ్చని అన్నారు. జిల్లాలో మహిళల భద్రతకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఎట్టి పరిస్థితుల్లో మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాలోని అన్ని కళాశాలలో మహిళల భద్రతకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో నేరాల సంఖ్య 20 శాతం తగ్గడం పోలీసు సిబ్బంది కృషి ఫలితమే నని కొనియాడారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో ప్రతి అర్జీదారుని న్యాయం జరగాలని గాంజాను సరఫరా చేసే నేరస్తులపై ఉక్కు పాదం మోపాలని అన్నారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ కు సంబంధించి విస్తృత ప్రచారం చేయాలని తద్వారా నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా 30 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు పోలీసు ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, డిఎస్పి ప్రసన్నకుమార్,ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులను కొనండి దేశాబివృద్ధికి పాటుపడండి

**స్వరాజ్ ట్రాక్టర్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి**
**జీఎస్టీ సంస్కరణలతో ఒక్కో ట్రాక్టర్ పై రూ.40 నుండి 800 వేలదాకా ఆదా అవుతోందని రైతుల సంతోషం**
**జీఎస్టీతో సేల్స్ బాగా పెరిగాయంటున్న డీలర్స్ అసోసియేషన్**
**ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు**



**కరీంనగర్, సెప్టెంబర్ 25(నినాదం) :** స్వదేశీ వస్తువులనే వాడాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మన దేశంలో తయారు చేసిన వస్తువులు కొనుగోలు చేయడం ద్వారా స్థానిక కంపెనీలు, చిన్నతరహా వ్యాపారాలు బలపడతాయని, ఉద్యోగావకాశాలు పెరుగుతాయని తెలిపారు. స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమ వుతుందని, డబ్బు దేశంలోనే చలామణి అవుతుందని పేర్కొన్నారు. స్వయం సమృద్ధి చెందిన దేశంగా ఆత్మ నిర్భర భారత్ అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతివ్వాలని కోరారు. జీఎస్టీ సంస్కరణల ఫలితంగా 'స్వరాజ్ సంస్థ' ట్రాక్టర్ ధర రూ.40 వేల నుండి రూ.80 వేల వరకు తగ్గిన నేపథ్యంలో పలువురు రైతులు వాటిని కొనుగోలు చేశారు. స్వరాజ్ ట్రాక్టర్స్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు ఆయా ట్రాక్టర్లను కేంద్ర మంత్రి చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఆయా రైతులతో, డీలర్స్ తో మాట్లాడి ఒక్కో ట్రాక్టర్ పై ఎంత ధర తగ్గిందని ఆరా తీశారు. జీఎస్టీ సంస్కరణలవల్ల తాను కొన్న ట్రాక్టర్ ధర రూ.10 లక్షల 50 వేలు ఉండగా, ప్రస్తుతం రూ. 9 లక్షల 80 వేలకే వచ్చిందని తద్వారా రూ.70 వేలు ఆదా అయ్యాయని మక్కపల్లికి చెందిన రైతు అఖిల్ చెప్పారు. మానకొండూరు మండలం లింగాపూర్ కు చెందిన అనిల్ కుమార్ అనే రైతు మాట్లాడుతూ జీఎస్టీ వల్ల తనకు రూ.50 వేలు ఆదా అయ్యిందన్నారు. నుస్తులాపూర్ కు చెందిన వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ తాను ట్రాక్టర్ కొనడంవల్ల రూ.50 వేలు ఆదా అయ్యిందన్నారు. స్వరాజ్ ట్రాక్టర్ డీలర్ వెంకట్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో స్వరాజ్ కు చెందిన వివిధ రకాల ట్రాక్టర్లు ఒక్కో దానిపై సగటున రూ.40 నుండి రూ.80 వేలదాకా తగ్గింపు జరిగిందన్నారు. తద్వారా ట్రాక్టర్స్ సేల్స్ బాగా పెరిగాయని, రైతులు కూడా చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారంతా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ జీఎస్టీవల్ల కలుగుతున్న ప్రయోజనాలను మీ చుట్టుపక్కలనున్న వారందరికీ వివరించాలని

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ

**ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్**





**కరీంనగర్, సెప్టెంబర్ 25(నినాదం) :** పరమ పూజనీయ డా. కేశవరామ్ బలీరామ్ హెడ్గేవార్ 1925లో మహారాష్ట్రలోని నాగపూర్ లో కేవలం పది మందితో ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి అన్నారు. గురువారం రోజున తిమ్మాపూర్ ఖండ పర్ల పల్లి లో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ, 1925 నుండి 2025 ఏళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానం పూర్తిగా దేశసేవకోసమే కొనసా గిందన్నారు. భారతీయ చరిత్ర , సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించడానికి , దేశ పరం వైభవ స్థితి కోసం ఆర్ఎస్ఎస్ వందేళ్ల గా పనిచేస్తుందన్నారు. దేశంలో ఏ ప్రకృతి విపత్తులు. , అనుకోని ప్రమాదాలు సంభవించిన ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేసిన ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ యే అన్నారు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ దిశలో సంఘం ప్రయాణాన్ని మొదలు పెట్టిందన్నారు. అందులో భాగంగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, సామాజిక సమరత, స్వదేశీ , పౌర నియమాలు బాధ్యత లు అనే అంశాలతో ముందు కొనసాగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీ జి బి పర్లపల్లి శాఖ మేనేజర్ గుగులోతు తిరుపతి మాట్లాడారు. ,ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, ఆర్ఎస్ఎస్ బాధ్యులు నర్సింగ్ జి, పర్లపల్లి ఉపఖండ ప్రముక్ బుడిగే రమేష్ జి తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామిని దర్శించుకున్న సిద్దిపేట కలెక్టర్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 25 (నినాదం) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లో గల శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంను గురువారం రోజు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి అదనపు కలెక్టర్ గిరిమా అగర్వాల్ శ్రీ స్వామివారిని దర్శించి శ్రీ వీరభద్ర స్వామి వారికి అభిషేకము మరియు భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనం తరం వారికి దేవాలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందిం చారు ఈ కార్యక్రమంలో ఈవో కిషన్ రావు అర్చకులు రాజ య్య, రాంబాబు సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## శ్రామిక ఆటోనగర్ వెల్పర్ సొసైటీకి ఎస్డిఎఫ్ నిధుల కేటాయింపు

**ప్రణవ్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆటోనగర్ సొసైటీ సభ్యులు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని శ్రామిక ఆటోనగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పరాకుశం కృష్ణస్వామి మాట్లాడుతూ మా ఆటోనగర్ సొసైటీ కి నిధులు కేటాయించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ ఒడితల ప్రణవ్ బాబును కోరగా వెంటనే స్పందించి కార్మికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆటోనగర్ సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి కమిటీ హాలుకొరకు కోరపల్లి రోడ్డు నుండి శ్రామిక ఆటోనగర్ వెల్పర్ సొసైటీ వరకు సిసి రోడ్డు కోసం నిధులు కేటాయించడం జరిగిందని పనులకు ఇప్పుడు మోక్షం లభిస్తుందని దానికి సహకరించిన ప్రణవ్ బాబు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సిసి రోడ్డు కోసం 7 లక్షలు శ్రామిక ఆటోనగర్ సొసైటీ కమిటీ హాల్ కోసం 3 లక్షలు కేటాయించడం మొత్తం కలిపి 10 లక్షల విలువ చేసే నిధులను ఎస్ డి ఎఫ్ ఫండ్ ద్వారా ప్రణవ్ బాబు మంజూరు చేపించారని వారికి, జిల్లా మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రామిక ఆటోనగర్ వెల్పర్ సొసైటీ అధ్యక్షులు పరాంకుశం కృష్ణస్వామి ప్రధాన కార్యదర్శి శేషం శ్రీనివాస్ కోశాధికారి పంతాటి రవీందర్ సీనియర్ నాయకులు వీణవంక రామలింగ చారి. రాజ కొమురయ్య. సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వంగర ఆసుపత్రిలో బతుకమ్మ వేడుకలు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 25 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ వేడుకలు గురువారం రోజు వంగర ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య అధికారిని డాక్టర్ రుబీనా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచులు పండుగ అయిన బతుకమ్మ అంటే ప్రకృతిని , స్త్రీ శక్తిని పూజించే పండుగ గా ప్రత్యేక గుర్తింపు ఉన్న పండుగ, ఈ వేడుకల సందర్భంగా తంగేడు, గులుగు పువ్వులతో పాటు రంగు రంగు పూలతో బతుకమ్మలు పేర్చి పాటలు పాడుతూ ఎంతో ఆహ్లాదకరంగా ఈ వేడుకలలో పాల్గొన్నారు. ఈ వేడుకలలో వంగర ఆసుపత్రి వైద్యులు సిబ్బంది స్టాఫ్ నర్స్ లు ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**జేఎంసి బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షులు కమలాకర్**





**జవహర్ నగర్, సెప్టెంబర్ 25 (నినాదం):** సమాజంలో అసమానతలను రూపుమాపడానికి అంత్యోదయ అనే ఆయుధాన్ని పట్టిన నవభారత రూపశిల్పి గొప్ప వక్త తాత్వికవేత్త పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ అనిజవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షుడు కమలాకర్ పేర్కొన్నారు. గురువారం దీన్ దయాల్ జయంతి సందర్భంగా జవహర్ నగర్ బిజెపి పార్టీ కార్యాలయంలో దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి వందనం సమర్పించారు. అనంతరం కమలాకర్ మాట్లాడుతూ జనసంఘ వ్యవస్థాపకులలో ఒకరిగా భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాన్ని" ఏకత్వ మానవతావాదం"ప్రవచించిన వ్యక్తిగా ప్రపంచానికి తెలిసిన వ్యక్తి పండిత్ దీన దయాలేనని ఆ మహనీయుని జయంతి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిజెపి ఆఫీసులో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్, రాష్ట్ర బీజేవైఎం కార్యదర్శి ఉడత సంతోష్ గుప్తా, జిల్లా బిజెపి కార్యదర్శి కుర్ర పుణ్యరాజు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లిఖిత యాదవ్, రామ్ నాయక్, సన్నీ, యాదగిరి, ఓరిగంటి లత, రాజు నాయక్, రవి ముదిరాజ్, సంతోష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డెబ్బై యేండ్ల చరిత్ర

**వేలాది జర్నలిస్టుల విశ్వాసం**
**టీయుడబ్ల్యూజేకు మాత్రమే**
**యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ**



**అల్వాల్, సెప్టెంబర్ 25( నినాదం) :** దాదాపు డెబ్బై యేండ్ల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగివుండి, రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసం చూరగొంటున్న ఘనత దేశంలో తమ సంఘానికి మాత్రమే దక్కిందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ స్పష్టం చేసారు. టీయూడబ్ల్యూజే సంఘం కార్యకలాపాలకు ఆకర్షితులై, మహబూబ్ నగర్ జిల్లాలో ప్రధాన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులు ఇవ్వాళ బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయానికి తరలివచ్చి విరాహత్ అలీ సమక్షంలో యూనియన్ సభ్యత్వాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐక్యత, పోరాటాలు, త్యాగాల పునాదులపై తమ సంఘం నిర్మితమైందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పేరుతో లెటర్ హెడ్ లు, విజిటింగ్ కార్డులు సృష్టించి, పైరవీలు చేసుకుంటూ పబ్బం గడుపుకునే సంఘాలను జర్నలిస్టులు గుర్తించి, వారిని తిరస్కరిస్తూ, తమ సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న టీయూడబ్ల్యూజే-ఐజేయు సంఘం జెండా పట్టుకొని కదం తొక్కుతున్నట్లు విరాహత్ అలీ అన్నారు. కొన్ని అరాచక శక్తుల చర్యల మూలంగా ప్రస్తుతం మీడియా భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, పవిత్రమైన జర్నలిజం వృత్తిని పరిరక్షించేందుకు పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాలమూరు జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమాన్ని విస్తరింపజేయడంలో తమ సంఘం దివంగత నేతలు రఘురామయ్య, హన్మంత్ రెడ్డిల కృషి చిరస్మరణీయమన్నారు. జిల్లాల విభజనకు ముందు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మొత్తంలో తమ సంఘం సభ్యత్వాలు 400వరకు ఉంటే, జిల్లాల విభజన తర్వాత దాదాపు 1400కు చేరడం బట్టి చూస్తే తమ సంఘం పట్ల జర్నలిస్టులకు ఉన్న విశ్వాసాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని విరాహత్ తెలిపారు. 31జిల్లాల్లో తమ సంఘానికి ఇలాంటి ఆదరణే ఉందని ఆయన స్పష్టం చేసారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ. రాజేష్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం ప్రధాన కార్యదర్శి అశోక్, మహబూబ్ నగర్ జిల్లా నాయకులు విజయరాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు నోటిఫికేషన్
# విడుదల రిజర్వేషన్లు ఖరారు



**కరీంనగర్, సెప్టెంబర్ 25(నినాదం) :** జిల్లాలో మద్యం దుకాణాల నిర్వహణకు రిజర్వేషన్లు ఖరారైనట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్ రావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తయింది. జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను 17 దుకాణాలు గీత కార్మికులకు, 9 మద్యం దుకాణాలు ఎస్సీ కేటగిరీకి రిజర్వ్ చేశారు. 94 దుకాణాల్లో ఏయే దుకాణాలు గీత కార్మికులకు, ఎస్సీలకు రిజర్వ్ చేయాలో డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేశారు.జిల్లాలో మద్యం దుకాణాల నిర్వహ ణదారుల ప్రస్తుత కాలపరిమితి ఈ ఏడాది నవంబర్ 30 న ముగియనుంది. డిసెంబరు 1, 2025 నూతన టెండర్లు దారులను ఖరారు చేసేందుకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ఎస్సీ సంక్షేమ శాఖ డిడి నాగలేశ్వర్, సిఐలు జి.రాము ఎస్.అశోక్, ఎస్.బాబా, ఎస్ఐలు మహమ్మద్ ఇషాఖ్ పాషా, విజయ్ ఎక్సైజ్ సిబ్బంది అనిల్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

## ఇంటూరి భద్రమ్మ దశదినకర్మలో
# పాల్గొన్న మాజీ ఎంపీ నామ

**ఇంటూరి శేఖర్ మాతృమూర్తికి నామ ఘన నివాళ్లు**



**పాలేరు, సెప్టెంబర్ 25( నినాదం) :** కూసుమంచి మండలం, గోపాలరావుపేట లో జరిగిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్,ఎమ్మెల్సీ తాత మధు,మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి,హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను నామ పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ,బానోతు మంజుల బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బి రెడ్డి నాగచంద్రారెడ్డి,మల్లిడి వెంకటేశ్వర్లు,బెల్లం వేణుగోపాల్,ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న,ఆసిఫ్ పాషా,మరికంటి రేణుబాబు,గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ,బానోతు కిషన్ నాయక్,బజ్జూరి రామిరెడ్డి, మోహన్,కాసాని సైదులు, పడి శాల గోపి,ఉడుగు వెంకటేశ్వర్లు,దాసరి వెంకన్న,బాలకృష్ణ,కొండ సత్యం, కిరణ్ రెడ్డి,రేగళ్ల కృష్ణ ప్రసాద్,సోషల్ మీడియా బాలకృష్ణ,ఆర్మీ రవి,మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు.

## ఖమ్మం నగరంలో బతుకమ్మ
# వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ యుగంధర్



**ఖమ్మం, సెప్టెంబర్ 25(నినాదం) :** ఖమ్మం నగరంలో శ్రీ దుర్గమ్మ దేవి నవరాత్రిల సందర్భంగా జరుగుతున్న బతుకమ్మ వేడుకల్లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు. గురువారం ఖమ్మం నగర పరిధిలోని ఆయా డివిజన్లో జరుగుతున్న బతుకమ్మ వేడుకల్లో ఆయన స్వయంగా పాల్గొని మహిళతో కలిసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు అందరి పొంది సుఖ సంతోషాలతో ఉండి అందరూ చల్లగా ఉండాలని దుర్గమ్మను కోరుకుంటానని అన్నారు. ఆయన వెంట ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, యూదా డివిజన్లకు కార్పొరేటర్లు, నగర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (నినాదం) :** వనపర్తి పట్టణంలోని పానగల్ రోడ్డు (నెహ్రూ కమ్యూనిటీ హాల్) లో గురువారం సింహసేన ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారని మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద తెలిపారు. అత్యంత భక్తిశ్రద్ధలతో కాలనీ మహిళలు, యువత, ప్రజలు పాల్గొన్నారు. సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటూ ప్రజల జీవితాలలో ఈ విజయదశమి విజయాలు తీసుకురావాలని కోరుకున్నట్లు చెప్పారు. సింహ సేనా యువత, మహిళలు అమ్మవారి దీక్ష తీసుకొని లోకకళ్యాణం కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. అన్నపూర్ణ దేవిగా వెలసిన అమ్మవారిని నందిమల్ల శారద దర్శించుకున్నారు. సింహ సేనా యువత కె.రవి, శ్రీధర్, కార్తీక్, శ్రీకర్, శేఖర్ కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బీఆర్ఎస్ నేత మాతృమూర్తికి నివాళులు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (నినాదం) :** వనపర్తి పట్టణంలోని నాగవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జి అర్ బ్రదర్స్ మాతృమూర్తి జింకల లక్ష్మి దేవమ్మ దశ దినకర్మ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాణిక్యం, మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్, లక్ష్మీనారాయణ, నాయకులు చిట్యాల రాము, పెద్దముక్కుల రవి, వెంకటేష్ గౌడ్, అంజి, గౌడ నాయక్, ప్రేమకుమార్, యాదగిరి,గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగకు ఊరెళ్తున్నారా..

## అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి: బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం):** రానున్న దసరా, బతుకమ్మ పండుగలకు పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది సొంత గ్రామాలు, పట్టణాలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ డివిజన్ అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్బంగా ఏసీపీ రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు.

పండుగలకు ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు....

సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి.

విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్తే మంచిది. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ తో మూసివేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.

ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.

టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. రద్దీగా ఉన్న బస్సులలో ప్రయాణిస్తున్నప్పుడు, తమ విలువైన వస్తువులను తమ వద్ద జాగ్రత్త పరుచుకోవాలి, బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.

హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హెూమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై అండ్ గోద్రేజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రేజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు.

ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# దుర్గాదేవి ఆశీస్సులు అందరిపై ఉండాలి

## -రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి





**చేవెళ్ళ సెప్టెంబర్ 25(నినాదం):** దుర్గాదేవి దుర్గాదేవి చల్లని ఆశీస్సులు ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని రంగారెడ్డి జిల్లా గ్రంధాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసుదన్ రెడ్డి ఆకాంక్షించారు. దేవి నవరాత్రులలో భాగంగా గురువారం చేవెళ్ళ నియోజ వర్గం షాబాద్ మండల కేంద్రంలో దుర్గామాత అమ్మవారికి ప్రతిజ్ఞ పూజలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఎలుగంటి కవిత మధుసూదన్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అనంత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదన చేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ దుర్గమాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దుర్గాదేవి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, మాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సర్దార్ నగర్ మార్కెట్ కమీటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, నాయకులు రాహుల్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గౌరీశ్వర్ అంజిరెడ్డి, ప్రశాంత్, రాఘవేందర్, సాయి, ప్రభాకర్ రెడ్డి, సూర్య భాయ్, రాజేందర్ రెడ్డి, రమేష్, కిషోర్, రాఘవేంద్ర స్వామి, సందీప్ గౌడ్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, అమ్మవారి భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు బీఆర్ఎస్ నాయకులు



**సిద్దిపేట నినాదం :** గ్రామాల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోమిరెడ్డి. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, పాపయ్య మాజీ సర్పంచ్ లు ఆంజనేయులు, ఉమేష్, నరేష్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లో వైఫల్యం చెందిందన్నారు గ్రామాలలోపారిశుద్య నిర్వహణ పనులు చేపట్టడం లేదన్నారు. బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్లు చేయడం లేదన్నారు. యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత సర్పంచ్ చేసిన పనులకు నిధులు మంజూరు చేయాలి అన్నారు-ఈ కార్యక్రమం లో వీరా నాయక్, బాబు, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాల్ జీవితం ఆదర్శం: ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి





**చేవెళ్ళ సెప్టెంబర్ 25(నినాదం):** పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవితం ఆదర్శ మని, ఆయన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని పార్లమెంట్ సభ్యుడు కొండ విశేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చేవెళ్ల పుష్కరిణి (గుండం) దగ్గర మొక్కలు నాటరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ జీవితం ఒక గొప్ప ఆదర్శం. వారి జీవితం సరళత, నిష్కాపట్యత, అత్యుత్తమ బౌద్ధిక సామర్థ్యం రాజకీయ దూరదృష్టికి ప్రతీక అని ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా, ఒక దార్శనికుడు, సంస్కృతి రక్షకుడు నిజమైన దేశభక్తుడు. సమకాలీన భారతీయ రాజకీయంలో సిద్ధాంతపరమైన పునాది వేసిన గొప్ప వ్యక్తి అని వారి జీవితం ఆలోచనలు నేటికీ ప్రస్తుతాంశంగా ఉన్నాయని, ప్రతి ఒక్కరికీ, సేవా భావన కలిగిన యువతకు, ఆదర్శంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా జంగయ్య ఎన్నిక



**చేవెళ్ల సెప్టెంబర్ 25 (నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్ పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ 25వ జాతీయ మహాసభలో సిపిఐ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండల నివాసి పాలమాకుల జంగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎక్ దిన్, ఏక్ సాత్, ఎక్ గంట కార్యక్రమం

## నాగారం మున్సిపాలిటీలో శుభ్రతా దినోత్సవం




**కీసర, సెప్టెంబర్ 25, (నినాదం) :** రాష్ట్రవ్యాప్తంగా నరేంద్ర మోడీ పిలుపుమేరకు జరుగుతున్న ఏక్ దిన్, ఏక్ సాత్, ఎక్ గంట శుభ్రతా కార్యక్రమంలో భాగంగా, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మున్సిపాలిటీ సిబ్బంది, కాలనీవాసులు సమిష్టిగా పాల్గొని ఉదయపు శ్రమతో పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యం శుభ్రతలో ఎంతో కీలకమైనది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో శుభ్రతపై అవగాహన పెరుగుతుంది. ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనడం ద్వారా మన వాతావరణం మెరుగవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, మేనేజర్ సురేష్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రావణ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్లు ప్రదీప్, ఎ.బాబు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్‌లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమం డబుల్ బెడ్‌రూమ్ కాలనీలోని వాతావరణాన్ని శుభ్రంగా ఆరోగ్యకరంగా మారుస్తూ, ప్రజలలో శుభ్రతపై చైతన్యం తీసుకురావడంలో మైలురాయిగా నిలిచింది.

# అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం

## పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** చందానగర్ సర్కిల్ కార్యాలయంలో పలు అభివృద్ధి పనుల పురోగతిపై గురువారం పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చందానగర్ సర్కిల్ పరిధిలోని చందానగర్, మాదాపూర్, హాఫీజ్పేట్, మియాపూర్ డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అలాగే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి పనులు, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి విభాగం అధికారులు ఈఈ ఇంద్రబాయి, డిఈ శ్రీదేవి, డిఈ దుర్గాప్రసాద్, ఏఈ సంతోష్ రెడ్డి, ఏఈ సంతోష్, ఏఈ మన్యం టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**వికారాబాద్, సెప్టెంబర్ 25(నినాదం):** జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా, టీమ్ అధికారులు తాండూరు పట్టణంలో గంజాయి రవాణా జరుగుతుందని నమ్మదగిన సమాచారం మేరకు గురువారం తనికీలు నిర్వహిస్తుండగా కర్ణాటక రాష్ట్రం నుండి వికారాబాద్ జిల్లాకు గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి ని పట్టుకోన్నారు. ఈ తనఖీల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని కలబుర్గి జిల్లా, సేడం పట్టణానికి చెందిన వ్యక్తి ఖాసిమ్ పటేల్, కర్ణాటక నుండి రైలు ద్వారా తాండూర్ కి గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. పట్టుబడిన వ్యక్తి వద్ద నుండి 1100 గ్రాములు డ్రై గంజాయిని పోలీసులు స్వాదినం చేసుకోన్నారు. పట్టుబడిన నిందితున్ని, స్వాధీనం చేసుకున్న సరుకును తదుపరి విచారణ నిమిత్తం తాండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

# తెలంగాణ అస్తిత్వానికి చిహ్నాం బతుకమ్మ

## పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** తెలంగాణ అస్తిత్వానికి చిహ్నంగా నిలిచే పండుగ బతుకమ్మ అని, ప్రకృతే పరమాత్మగా తలుస్తూ పూలనే అమ్మవారిగా భావించి పూజించే పండుగ బతుకమ్మ అని ఆడపడుచులకు అపురూపమైన పండుగ అని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీఅన్నారు. గురువారం భాగ్యనగర పట్టణ మహిళ సమాఖ్య చందానగర్ సర్కిల్ 21 ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల్లో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు ప్రాంగణంలో జరిగిన సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీ శశిరేఖ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మితో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ ఆచార, సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పర్వదినం అని అన్నారు. అతి పవిత్రమైన పండుగ ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరికి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఓ వెంకటేష్, నరేందర్ బల్లా, నాయకులు, కార్యకర్తలు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశం

## హాజరైన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు సెప్టెంబర్ 25 (నినాదం)** మునుగోడు మండల పులిపలుపుల గ్రామంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ నూతన గృహప్రవేశ , ఎల్లమ్మ పండుగ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబీ చైర్మన్. కుంభం శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దోటి నారాయణ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవుల వేళ జర జాగ్రత్త..

## డిఐ రమేష్ నాయుడు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** దసరా సెలవుల వేళ.. దొంగలు వస్తారు, దోచుకుపోతారు తస్మాత్ అంటూ.. పండగల వేళ ఇళ్లలో దొంగతనాల నివారణకు పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ సందర్భంగా గురువారం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఐ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో దసరా పండుగకు ఊరికి వెళ్లే వారికి కొన్ని సూచనలు తెలియజేశారు. దసరా పండగ సెలవుల నేపథ్యంలో నగరం నుంచి ప్రజలు తమ తమ స్వగ్రామాలకు వెళ్తుంటారు. ఈ సమయంలో తాళాలు వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకొని దొంగలు రెచ్చిపోయే ప్రమాదం ఉంది. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిఐ రమేష్ నాయుడు సూచిస్తున్నారు.

**పోలీస్ వారి విజ్ఞప్తి..** ఇంటి ముందు తలుపులకు సెంట్రల్ లాక్ వేసి బయట గడియ పెట్టి తాళం వేయండి. ఊరు వెళ్తే బంగారం, వెండి ఇతర విలువైన ఆభరణాలు, నగదు ఇంట్లో ఉంచవద్దు. వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచడం లాంటివి చేయాలి. అనుమానస్పదంగా కనబడే వ్యక్తులు గాని కాలనీలో తిరుగుతున్నా మియాపూర్ పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 100 కి గాని తెలియజేయాలి. సంతులకు వెళ్లేవారు పోలీస్ స్టేషన్ లో గాని పక్కవారికి గాని చెప్పి వెళ్ళవలెను.

# అన్నపూర్ణ ఆవతారంలో అమ్మవారు

మహాదేవపూర్ సెప్టెంబర్ 25, (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని తస్సర్ కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి నవరాత్రులలో భాగంగా నాలుగవ రోజు గురువారం అమ్మవారు అన్నపూర్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అన్నపూర్ణ దేవికి పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద వితరణ చేశారు

## ప్రమాద సూచిక బోర్డులు లేని

# రోడ్డు డివైడర్ పనులు

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇష్టారాజ్యంగా డివైడర్ పనులు

### నిత్యం ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

### నిద్రవస్థలో ఆర్ అండ్ బి అధికారులు





**దమ్మపేట, సెప్టెంబర్ 26(నినాదం):** మండల కేంద్రంలోని గత ఆరు నెలలుగా సెంట్రల్ లైటింగ్ సంబందించిన పనుల్లో భాగంగా చేపట్టిన రోడ్డు డివైడర్ పనులు ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మండల ప్రజలకు నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారాయి. రహదారికి ఇరువైపులా రాళ్లు, కంకర, ఇసుక, వంటి పరికరాలు ఉండడంతో వాహనదారులు ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. ఎటువంటి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చెయ్యకపోవటంతో వాహనదారులు రాత్రి వేళలో డివైడర్ పనుల పరికరాలు కనిపించక అనేక ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలవుతున్నారు. గతంలోనూ రెండు మూడు ప్రమాదాలు జరిగి ఆస్పత్రి పాలైన సంఘటనలు జరిగినప్పటికీ సదరు కాంట్రాక్టర్ అవేమి పట్టించుకోకుండా యధావిధిగా పనులు కొనసాగించడంతో సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు కనీస పరిరక్షణ లేకుండా నిర్లక్ష్యం వహించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డివైడర్ పనులు చేపట్టే ప్రదేశంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉండగా అవేమి ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు, మరియు పాదచారులకు రోడ్డుపై ఉన్న దుమ్ము ధూళితో ప్రతిరోజు ఇబ్బందులు తప్పడం లేదు. దింతో ముడుపుల మత్తులో ఆర్ అండ్ బి అధికారులు ఉన్నట్లు ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**మండలంలో ఆర్అండ్‌బి అధికారుల పరిరక్షణ కరువు...**

ఆర్ అండ్ బి అధికారుల నిద్రవస్థతో మండల వ్యాప్తంగా ఉన్న రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. పలుచోట్ల రహదారులపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి నిత్యం వాహనదారులు ప్రమాదానికి గురికాక తప్పడం లేదు. అంతేకాకుండా పలుచోట్ల రోడ్లపై పిచ్చి మొక్కలు కమ్మేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలో ఎదో ఒక చోటా రోడ్డు ప్రమాదంతో మృత్యువు గంట మోగుతూనే ఉంది. సూచిక బోర్డులు నేలపై పడిన, కొన్ని చోట్ల పిచ్చి మొక్కలతో అల్లుకుపోయినా కనీసం అటు వైపు కూడా కన్నెత్తి చూడని అధికారులపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యం వహించడం పై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని మండల వ్యాప్తంగా ఉన్న రోడ్డు మరమ్మతులను చేపట్టాలని లేనియెడల జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత క్షేత్రస్థాయి అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని అధికారులను హెచ్చరించారు.



# సాంస్కృతిక వైభవానికి ప్రతీక బతుకమ్మ

తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు

## హెచ్‌సియులో అంబరాన్నంటిన సంబరాలు





ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ... ఏమేమి కాయొప్పునే గౌరమ్మ



**హైదరాబాద్, (నినాదం):** బతుకమ్మ స్వచ్ఛమైన ప్రకృతి ఆరాధన ఉత్సవమని తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు పేర్కొన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ... సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా బతుకమ్మ ఉత్సవం వెల్లి విరిసిందని అన్నారు. స్త్రీల ఆత్మగౌరవానికి దృష్టాంతంగా బతుకమ్మ నిలుస్తుందని అన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో తన అస్తిత్వాన్ని మర్చిపోకుండా ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తున్నారని అన్నారు. దేవతలను మనం పూలతో పూజిస్తాం కానీ పూలనే దేవతలుగా తభావించి నిర్వహించే గొప్ప ఉత్సవం బతుకమ్మ. బతుకమ్మ అడవి పూల పండుగ. అడవి పూలలో ఉన్న ఔషధ గుణాలన్నీ స్త్రీల మానసిక వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయని అన్నారు. ఇటువంటి పండుగలు విద్యాలయాల్లో పాఠ్యాంశాలతో పాటుగా సహ పాఠ్యాంశాల ప్రాముఖ్యతను నిర్వహిస్తుందని అన్నారు. విద్యార్థుల్లో సాంస్కృతిక వ్యక్తిత్వ మానసిక పునర్నిర్మాణానికి అనువైన ప్రేరణ లభిస్తుందని అన్నారు. పల్లె సీమల ప్రతిబింబానికి గ్రామీణ ప్రజల ముగ్ధ మనోహర సహజ సంస్కృతికి బతుకమ్మ ఆలవాలమైందని అన్నారు. బతుకమ్మ పాటల్లో గల చారిత్రక సామాజిక సాంస్కృతిక నేపథ్యంలో గల వీర శౌర్య గాథలు స్త్రీలలో పునఃశక్తిని సాధిస్తుందని అన్నారు. వారిలో నవ చైతన్యాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన రాసిన మానవీయ శాస్త్రాల భాషా సమ్మేళనానికి సంబంధించిన బతుకమ్మ పాటను పాడి విద్యార్థులందరికీ ఆట పాటలో భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య గోనానాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య డి. విజయలక్ష్మి, ఆచార్య పీ. వారిజారాణి, ఆచార్య త్రివేణి వంగరి, ఆచార్య బి. తిరుపతి, డాక్టర్ బి. భుజంగ రెడ్డి. డాక్టర్ విజయకుమార్, డాక్టర్ బాశెట్టి లత, డాక్టర్ డి. విజయకుమారి, డాక్టర్ దార్ల మంజుశ్రీ, డాక్టర్ శైలజ, విభాగాల అధ్యాపకులు పాల్గొన్నార. పరిశోధకులు, విద్యార్థులు తదితరులు ఆటపాటలతో అలరించారు.

## తన జాతి అస్తిత్వ వేదనే
# జాషువా సాహిత్యం



**హైదరాబాద్, (నినాదం):** ఒకవైపు ఈ ప్రేయసిని వర్ణిస్తుంటే, మరొకవైపు జాతీయో ద్యమం పేర కొన్ని ఆధిపత్యాన్ని వర్ణిస్తుంటే సమాజంలో దళితుల అస్తిత్వమే తన రచనగా ఎన్నుకున్న మహాకవి గుర్రం జాషువా అని ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి విమర్శ కులు, సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా.కోయి కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. గురువారం సాయం త్రం హెచ్‌సియులో బహుజన స్టూడెంట్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో గుర్రం జాషువా 130 వ జయంతిని నిర్వహించారు. ఈ సమావేశంలో డా.కోయి కోటేశ్వరరావు జాషువా సాహిత్య దృక్పథాన్ని సోదాహరణంగా వివరిం చారు. ఆనాటి దళిత, మహిళావిముక్తి, కార్మిక సమస్యలు, బుద్ధిజం, మతమౌఢ్యాన్ని, దేశభక్తినీ అనేకపార్శ్వాలలో కవిత్వం రాశారని వివరిం చారు. బహుజన రాజ్యాధికార దిశగా ఆయన రచనలు సాగాయని కొనియాడారు. బహుజన సమాజమంతా జాషువాను ప్రేరణగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు. కాన్షీరాం లాంటి బహుజన నాయ కుడి అవసరం, కాన్షీరాం ఆలోచన బతకాల్సిన అవసరం ఉందని మీరంతా బహుజన రాజ్యం కోసం పాటుపడండి అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. హెచ్‌సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ జాషువా సాహిత్యం నేటికీ సమాజాన్ని చైతన్యవంతం చేస్తుందని సోదాహరణంగా వివరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తనను తాను డీ కాస్టిఫైడ్ చేసుకున్నాడని, ఫిరదౌసి, గబ్బిలం వంటి కావ్యాలు జాషువాని అన్ని వర్గాల వారు ఆమోదించేలా చేసిందని, అనేక ప్రక్రియల ద్వారా సాహిత్య రచన చేయడం ఆయన గొప్పతనం అని అన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న డా.ఏపిజె అబ్దుల్ కలామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎం.మంజుశ్రీ మాట్లాడుతూ జాషువా సాహిత్య సామాజిక చైతన్యంతో కూడిందనీ, దీనితో పాటు గొప్ప చమత్కారం కలిగినవారని వివరించారు.

తెలుగు వారి అంబేద్కర్ జాషువా అని ఆయన అభివర్ణించారు. ఆయన కవిత్వమంతా సామాజిక రుగ్మతలను ప్రతిఫలిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి సాకు రచన అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎఫ్ అధ్యక్షుడు అంజి ఎర్రోళ్ల, త్రివేణి, దివాకర్, మోహన్, రచన, హరీష్ చిలుక, సుష్మిత, విమల, రోహిత్, జగదీష్, శ్యామ్, అనిల్, శిల్ప, దాసరి శ్రీనివాస్ విద్యార్థి మిత్రులు, పరిశోధకులు పాల్గొని జాషువా జయంతి వేడుకలను నిర్వహించారు.

## పర్యావరణ పరిరక్షణే
# ప్రాణికోటికి రక్షణ

ఐరాస లాంటి పలు అంతర్జాతీయ సంస్థలు నిర్వహించే అతి పెద్ద కార్యక్రమాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణ యజ్ఞాన్ని నిరంతరం కొనసాగుతూ మనకు హెచ్చరికలు చేస్తూ వస్తున్నది. పర్సావరణ ఆరోగ్యమే సకల జీవకోటిని సౌభాగ్యమని తెలుసుకొని మన జీవనశైలిని 'హరిత ఆలోచన'ల వైపు మళ్లిస్తేనే పర్యావరణ కాలుష్యం తగ్గిపోయి మనకే కాకుండా భవిష్యత్తు తరాలకు ఆరోగ్య గొడుగులు పడతాయని తెలుసుకుందాం. పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణాలుగా అనాలోచిత సాగు పద్దతులు, మైనింగ్, ఆటోమొబాల్ ఉద్గారాలు, శిలాజ ఇంధనాల ఉద్గారాలు, అటవీ కార్చిచ్చులు, రేడియోధార్మిక పదార్థాలు, మురుగు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామికీకరణ, రవాణా, పట్టణీకరణ, భూతాపం, అడవుల నరికి వేత, నిర్మాణ రంగం లాంటి అవాంఛనీయ అంశాలు నిలుస్తున్నాయి. పర్యావరణ కాలుష్యం ఫలితంగా మానవాళి/ ప్రాణికోటి అనారోగ్యాలు, జీవ వైవిధ్యానికి విఘాతాలు, వాతావరణ మార్పులు, ఆర్థిక ప్రతికూలతలు, సామాజిక ప్రభావాలు లాంటి పలు దుష్ప్రభాలు కలుగుతున్నాయి. వివిధ రకాల కాలుష్యాల్లో గాలి, నేల, నీటి, శబ్ద, రేడియోధార్మిక, దుమ్ము, ఉష్ణ, విష వాయు, సముద్ర, కాంతి కాలుష్యాలు ప్రధానమైనవని మనకు తెలుసు.

**పర్యావరణ కాలుష్యానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం:** 26 సెప్టెంబర్ 2025న ప్రపంచవ్యాప్తంగా 2011 నుంచి మానవాళి ఘనంగా నిర్వహించుకునే "ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం (వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ డే)" నిర్వహించుకునే వేళ 2025 ఇతివృత్తంగా "స్వచ్ఛమైన గాలి : ఆరోగ్యవంతమైన మానవాళి" అనబడే అంశాన్ని తీసుకున్నారు. మానవాళి ఆరోగ్య పరిరక్షణతో పాటు శ్రేయస్సు కల్పనకు గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడం, వాతావరణ ప్రతికూల మార్పులను తగ్గించడం, శ్వాసకోశ సంబంధ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండడం కొనసాగాలి. గాలి, నేల, జల కాలుష్యాలకు ప్రధాన ప్రమాదకర కారణంగా నిలుస్తున్న ప్లాస్టిక్ కాలుష్యంతో భూమాత ఊపిరి పీల్చడం కష్టంగా తోస్తున్నది. ప్లాస్టిక్ కాలుష్య కోరల్ని పెకిలించడానికి రీయూజ్, రీసైకిల్, రెఫ్యూజ్, రెడ్యూస్, రీథింక్ అనే నినాదాలకు కార్యరూపం దాల్చడం మాత్రమే మన ముందున్న ఉత్తమ కర్తవ్యం. ప్లాస్టిక్ కాలుష్య దుష్ప్రభావంతో వాతావరణ ప్రతికూల మార్పులు, నేల/ప్రకృతి/ జల/జీవ వైవిధ్య సంక్షోభాలు, వ్యర్థాల కాలుష్యం లాంటి ప్రమాదకర సమస్యలు ప్రాణికోటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏట 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమాతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నేడు ధరణిలో నెలకొన్న జల నెలవులు, నేలలు ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం కావడం జరుగు తోంది. నేల లేదా జలాల్లోకి చేరిన ప్లాస్థిక్ జీవ విచ్ఛిన్నం లేదా డీగ్రేడేషన్ కావడానికి వంద ఏం డ్లు కూడా పట్టవచ్చని నిపుణులు హెచ్చరించడం గమనార్హం.

**మన ఏకైక భూమాతను కాపాడుకునే మార్గాలు:** ఒక పర్యావరణవేత్తకో, పర్యావరణ పరిరక్షణ సంస్థకో సంబంధించిన అంశం కాదని, ఒక రోజు మాత్రమే పాటించి మరిచిపోయే విషయం కాదు ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మనందరం తెలుసుకోవాలి. మన జీవన విధానంలో ప్రతి క్షణం పర్యావరణ హితాన్ని కోరుతూ మన జీవన పయనం కొనసాగించాలి. పర్యావరణ కాలుష్యానికి కారణం కాకుండా మన జీవనశైలిని మార్చుకుంటూనే పౌర సమాజంలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచడం మన కనీస కర్తవ్యంగా భావించాలి. విద్యార్థులు, పాలసీ మేకర్స్, తల్లితండ్రులు, పౌర సమాజం కలిసి పర్యావరణాన్ని కాపాడే మహాయజ్ఞంలో భాగం కావాలి. మొక్కలు నాటడం, నాటిన మొక్కలను కాపాడడం, కార్చిచ్చులను నివారించడం, అడవుల నరికివేతను అరికట్టడం, వ్యర్థాలను తగ్గించడం, ప్రజలను చైతన్య పరచడం, హరిత ఆలోచనలకు రూపం ఇవ్వడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవడం లాంటి పలు చర్యలను ప్రతి ఒక్క పౌరుడు తీసుకోవాలి. మనదైన ఏకైక భూమాతకు హరిత చీరలు కట్టి, వాతావరణ పరిశుభ్రతను పాటించి, జల వనరులను వ్యర్థాల నుంచి రక్షించి, మన ఏకైక భూగృహాన్ని కాపాడుకుందాం. మనమనుడకు కారణమైన ధరణిని మనసుల్లో పెట్టుకొని చూసుకుందాం. మనకు మేలు చేస్తున్న పర్యావరణానికి కీడు తలపెట్టవద్దు. అన్నీ తెలుగు మన కోతిని మనమే తవ్వుకోవద్దు. మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవద్దు.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**